# అష్ట వసువులు

పిల్లలూ ఇప్పుడు అష్ట వసువుల పేర్లు ఏమిటో చూద్దామా?

- ఆపుడు
- ధ్రువుడు
- సోముడు
- ధరుడు
- అనిలుడు
- అనలుడు
- ప్రత్యూషుడు
- ప్రభాసుడు

ఈ అష్ట వసువుల కథ ఒకటి చెప్పుకుందాం ఇక్కడ.

వశిష్ట మహాముని ఆశ్రమంలో నందిని అనే దివ్య శక్తులు గల గోమాత ఉండేది. ఆ గోక్షీరం తాగిన వాళ్ళకి జరా మరణాలు ఉండవు అని అందరూ చెప్పుకునేవారు.

ఈ సంగతి విన్న ప్రభాసుడి భార్య అయిన యోగసిద్ధి , ఈ అష్టవసువులందరిని ప్రేరేపించి నందినిని అపహరించేటట్లు చేసింది. ఇది తెలుసుకున్న వశిష్ఠ మహాముని కోపంతో భూలోకంలో పుట్టండి అని శపించాడు. వారు అంతా బిక్క మొహాలు వేసుకుని బయలుదేరారు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సరే ఇది అలా ఉండగా ఇక్ష్వాకు వంశపు రాజులలో పేరు పొందిన మహాభిషుడు ఇంద్ర సభలో ఉన్నప్పుడు గంగాదేవి పైట జారగా మోహావేశంతో చూస్తూ ఉండగా, అది గమనించిన బ్రహ్మ మహాభిషుడిని మానవుడిగా జన్మించమని శపించాడు.

ఈ మహాభిషుడే శంతన మహారాజు.గంగాదేవి కూడా మహాభిషుడితో ప్రేమలో పడి భూమికి వచ్చింది.

గంగ అలా భూలోకానికి ప్రయాణం అవుతూండగా, ఈ బిక్క మొహాలు వేసుకున్న అష్ట వసువులు ఎదురు పడి "అమ్మా - మాకు నువ్వే శాపవిమోచనం కలిగించాలి. మమ్మలని నీ కుమారులుగా పుట్టనివ్వు. పుట్టగానే మమ్మల్ని నీళ్ళలో పడవేసి , మా మానవ జీవితాన్ని హరించి మాకు తిరిగి పుణ్యలోక ప్రాప్తి కలిగించు" అని వేడుకున్నారు.

గంగ దానికి ఒప్పుకుంది, కాని ఒక షరతు పెట్టింది. ఒక్క కొడుకుని మాత్రం చంపను. నాకు ఒక దీర్ఘాయుష్మంతుడయిన మహాబలశాలి, అతిలోక వీరుడు అయిన కొడుకుని చూసుకోవాలి అని ఉంది. దానికి మీలో ఎవరు ఒప్పుకుంటారో చెప్పండి అని అన్నది.

అప్పుడు ఎనిమిదవ వసువు అయిన ప్రభాసుడిని ఆ పనికి ఒప్పించారు మిగిలిన వారు. అతనే కురు పితామహుడు అయినటువంటి దేవవ్రతుడు లేక భీష్ముడు.

అదర్రా పిల్లలూ అష్ట వసువుల కథ.

Keywords: ashTa vasuvulu, ashTavasuvu, ashTa vasuvu, SantanuDu, gangA dEvi, brahma, indra sabha, mOham, mOhAvESam, dEvavratuDu, bhIshma pitAmahuDu, vaSishTa muni, nandini gOvu



PDF created with pdfFactory trial version www.pdffactory.com